# టేకులపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- ఆకేసి ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్క జాములై సందమామ.. చూడ జాములై సందమామ.. శివుడు రాకపై సందమామ.. తెలంగాణ ప్రత్యేక పండుగైనా బతుకమ్మ పండుగ వేడుకలు గురువారం టేకులపల్లి మండల వ్యాప్తంగా పరిసర గ్రామాల్లో ఘనంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుండి మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో తరలివచ్చి బస్టాండ్ సెంటర్, బొడ్రాయి సెంటర్, బోడురోడ్ సెంటర్ ల నుంచి కోదండ రామాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు.

2లో...

సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...




శుక్రవారం 11, అక్టోబర్ 2024
8 పేజీలు

# విద్యుత్ ఉపకేంద్ర ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



పలు అంశాలపై అధికారులకు సూచన

విత్తనోత్పత్తి క్షేత్రం పరిశీలన

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-నియోజక వర్గం కేంద్రం అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఈనెల 12న ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం స్థానిక కర్మాగారాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ ప్రారంభానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఎండీ యాస్మిన్ బాషా లు హాజరు కావడం ప్రారంభం అనంతరం ఆయిల్ ఫాం సాగు విస్తరణ, తోటలు నిర్వహణపై ఐఐఓపీఆర్ నిపుణులతో అవగాహన సదస్సు ఉన్న నేపథ్యంలో ఆయిల్‌ఫెడ్ అధికారులతో మాట్లాడిన కలెక్టర్ ఏర్పాట్ల ను సమీక్షించారు. 2వ పేజీలో...



# అనాథ చిల్డ్రన్స్‌తో ఐఏఎస్‌ల ఆత్మీయ విందు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

అనాథలనే భావన మనస్సు నుండి తీసివేయాలి

జిల్లా యంత్రాంగం మీతో ఉన్నారనే ధైర్యంతో ముందుకు సాగాలి

బాలసదనం పిల్లలతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్: మనం బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఆనతరం బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బాలసదనంలో ఉన్న 27 మంది పిల్లలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి ఖమ్మం నగరంలో కావేరి రెస్టారెంట్ లో డిన్నర్‌కు తీసుకొని వెళ్ళారు.

2లో...



# శ్రీకృష్ణుడి గుడిలో చోరీ

రూ. 70 వేల విలువైన ఆభరణాలు చోరీ

మూడు హుండీలను ఎత్తుకెళ్ళిన దొంగలు

ఖమ్మం, అక్టోబర్ 10 : ఖమ్మం ఖానాపురంలోని శ్రీకృష్ణుడి గుడిలో మంగళవారం అర్ధరాత్రి దొంగులు పడి స్వామి వారి ఆభరణాలను, హుండీలను ఎత్తుకెళ్లినట్లు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గుడి చైర్మన్ గార్లపాటి నాగేశ్వరరావు ఖానాపురం హవేలీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూజారీ గుడిలో కార్యక్రమాలు ముగించుకుని, గుడి తలుపులు మూసి ఇంటికి వెళ్ళారు. బుధవారం ఉదయం పని మనిషి వచ్చి చూడగా గుడి ప్రధాన ద్వారం తాళాలు పగులగొట్టి ఉండడం చూసి, పూజారీకి తెలియజేశారు. దీంతో గుడి చైర్మన్కు తెలియజేయగా ఆయన వచ్చి చూసి, చోరీని గుర్తించారు. ఈ సందర్భంగా రూ.70వేల విలువైన బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయని ఫిర్యాదులో గుడి చైర్మన్ పేర్కొన్నారు. మూడు హుండీలను ఎత్తికెళ్లారని తెలిపారు. ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పోయిరా బతుకమ్మ, పోయిరా...

# తిరిగి మా ఇంటికి రావమ్మ...

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- పోయిరా బతుకమ్మ పోయిరా తిరిగి మా ఇంటికి రావమ్మ అంటూ భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకున్న చివరి రోజు గురువారం పూజలు నిర్వహించి ఆ బతుకమ్మను ముర్రేడు వాగులో నిమజ్జనం చేసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. 2వ పేజీలో...

# ఘనంగా సద్దుల బతుకమ్మ.. ఆడి పాడి అలరించిన మహిళలు



ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 10: సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిరూపం ప్రకృతి పండుగ బతుకమ్మ అని మహిళలు అన్నారు . తొమ్మిది వ రోజు సాయంత్రం ఖమ్మం మున్నేరు వద్ద ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో నరిమానులు కలిసిమెలిసి ఆడిరు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదిరోజులపాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూపాడుతూ మహిళలు సంబురంగా నిర్వహించుకునే గొప్ప పండుగ అని అన్నారు. బతుకమ్మ వేడుకల్లో జిల్లాలోని వివిధవర్గాల మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం11, అక్టోబర్ 2024

## పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి మంత్రి తుమ్మలను ఆహ్వానించిన ఎమ్మెల్యే జారే..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** విజయదశమి సందర్భంగా ఈ నెల 12వ తేదీన అశ్వరావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో నూతన పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి హాజరు కావాలంటూ అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పామాయిల్ రైతు సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు గురువారం గండగులపల్లి లోని ఆయన నివాసం వద్ద ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ క్రమంలోనే పామాయిల్ రైతుల శ్రేయస్సు కోసం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేసి వామాల్ రైతులకు పంట గిట్టుబాటు ధర ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషిచేసి పామాయిల్ గెలల ధరలను పెంచేలా చేసిన మంత్రి తుమ్మలను ఆహ్వానించి తుమ్మలచే



పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం చేశారు. మంత్రి తుమ్మలను ఆహ్వానించిన వారిలో ఎమ్మెల్యే జారే తో పాటు పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆలపాటి ప్రసాద్, ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, పామాయిల్ ఫ్యాక్టరీ అధికారులు ఉన్నారు.

## వాహనదారులు చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

### ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** ద్విచక్ర వాహనదారులు చట్టంలో ఉన్నటువంటి నియమ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయి కిషోర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ద్విచక్ర వాహనం నడిపే వారికి తప్పకుండా హెల్మెట్ ను ధరించాలని లేనియెడల వాహనదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలోనే మద్యం తాగి వాహనాన్ని నడిపితే చట్టపరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోయినా సరిపడా వయసు లేకుండా వాహనాలను నడిపిన ఒకే వాహనంపై ఎక్కువ మంది ప్రయాణం చేసినా సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనలు పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు గురి అవుతూ ఎదుట వారి ప్రాణాల మీదకు తెస్తున్న వాహనదారులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.




## కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో వేతనాలు బోనస్

### సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన సీఐటీయూ

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** కాంట్రాక్టు కార్మికులకు పండగ పూట పస్తులు లేకుండా వేతనాలు బోనస్ సకాలంలో ఇప్పించిన సింగరేణి యాజమాన్యానికి సిఐటియు కృతజ్ఞతలు తెలిపింది. గురువారం ఏలూరు భవన్లో జరిగిన సీఐటీయూ మండలకమిటి సమావేశం లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో వివిధ పద్ధతులలో కాంట్రాక్ట్ కార్మికులు గా పనిచేస్తున్న వారికి ముఖ్యంగా సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు నెల చివరలో వేతనాలు ఇస్తున్నారని,ఈ సమస్యపై ఆర్ఎల్సి వద్ద 6నెలలుగా సీఐటీయూ కేసు వేయడంతో గత నెల వేతనం 30వ తేదీ వేశారన్నారు. ఈ అంశం పై సీఐటీయూ ప్రతినెల జీఎంను కలిసి వినతి పత్రాలను ఇచ్చామని అయినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. పండుగ నేపథ్యం లో కాంట్రాక్టు కార్మికుల,సెక్యూరిటీ గార్డుల వేతనాలు పండుగ ముందు ఇవ్వాలని జీ ఎం ను కలసి విజ్ఞప్తి సీఐటీయు చేసిందన్నారు. జీఎం కాంట్రాక్టర్ పై వత్తిడి తెచ్చి నిన్న వేతనాలు,




బోనస్ ఇప్పించారని ఈ సందర్భంగా సింగరేణి చీఫ్ జనరల్ మేనేజర్కు సీఐటీయూ కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. ప్రతీ నెలా ఇదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సోలార్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు.జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇచ్చారని, అదే విధంగా సోలార్ పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్ నబి తోపాటు నాయకులు తాళ్లూరి కృష్ణ,సుల్తానా, మరియా, వెంకటమ్మ, నాగరాజు, మహమూద్, లక్ష్మణ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన్ కోరి గృహంలో దుర్గాష్టమి పూజలు

**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)–** దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గాష్టమి ఎనిమిదవ రోజు అయిన గురువారం పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి గృహంలో 21 మంది 10 సంవత్సరాలలోపు బాలికలతో పూజలు చేసి వారికి అన్నప్రసాదలిచ్చివారి ఆశీస్సులు పొందారు. పరదేశి ఆచార వ్యవహారమైన ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం దసరా పండగ సందర్భముగా ఇరవై సంవత్సరములుగా ఈ ఆనవాయితీని సొంత ఖర్చులతో కొనసాగిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ రకంగా నిర్వహించడం వలన దుర్గామాత ఆశీస్సులు లభిస్తాయని ఆయన అన్నారు.





## టియూఎఫ్ నాయకులు మంజూర్, మసూద్ లకు ఘన సన్మానం

**పాల్వంచ, సూర్య(మేజర్న్యూస్)–** పాల్వంచ పట్టణంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు దేవీలాల్ ఆధ్వర్యంలో ఇటీవలే టియూఎఫ్ జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన మంజూర్, టియుఎఫ్ రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్గా ఎన్నికైన మసూద్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పిసిసి సభ్యులు నాగ సీతారాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు లు హాజరయ్యాయారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజమైన ఉద్యమకారులకు రాష్ట్ర, జిల్లా పదవులు దక్కడం గర్వించదగిన విషయం అని తెలంగాణ ఉద్యమంలో మంజూర్ కుటుంబం పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు కచ్చితంగా న్యాయం చేస్తుందని, ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన హామీలను త్వరలోనే నిర్వహిస్తారని, న్యాయం చేసేవరకు తాము ఉద్యమకారుల వెన్నంటే ఉంటామన్నారు. అనంతరం మంజూర్, మసూద్లు మాట్లాడుతూ పదవులు తమ వెన్నంటి నడిచి ఉద్యమంలో అడుగడుగునా తమతో సమానంగా ఉద్యమించిన ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవమని, చివరి



ఉద్యమకారుడికి న్యాయం జరిగే వరకూ కచ్చితంగా కొట్లాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు శ్రీపాద సత్యనారాయణ, బుడగం నాగేశ్వరరావు, ఇజ్జగాని రవిగౌడ్, సమి, ముత్తయ్య, సురేష్ నాయక్, హసీబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవూఫ్, బండి లక్ష్మణ్, మురళీ నాయక్,విజయ్,అప్పారావు, నాగేశ్వరరావు, ప్రకాష్, తాజుద్దీన్,సాయి భార్గవ్,షఫి సేవాలాల్ సేన నాయకులు భరత్, చందు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటాకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో భారత పారిశ్రామిక దిగ్గజం, పద్మ విభూషణ్ రతన్ టాటా చిత్ర పటానికి పట్టణ కాంగ్రెస్ శ్రేణులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ భారత పారిశ్రామిక రంగం ఇంత అభివృద్ధి చెందటానికి అంకురార్పణ జరిగిందంటే టాటాల కుటుంబ పూర్వీకులే కారణమని, కేవలం లాభ నష్టాలు అంచనా లేకుండా దేశం లోని ప్రజలకు అవసరమయ్యే ఉప్పు నుండి ఉక్కు వరకు భారత దేశంలోనే తయారయ్యే విధంగా పరిశ్రమలను ఉద్యోగాల కల్పన, దేశ ఆర్థికఅభివృద్ధి లో కీలక పాత్ర పోషించారన్నారు. రతన్ టాటా తన సంపాదనలో 60శాతం సామాజిక సేవ కోసం వినియోగించడం హర్షించదగ్గ విషయమని, అయన మరణం దేశానికి తీరని లోటని తెలియచేస్తూ, ఆయనకు భారతరత్న ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఓబీసీ అధ్యక్షులు బిఎన్ చారి,పట్టణ కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, కొమర్రాజు విజయ్,దేవీలాల్, ఎస్ కే చాంద్, జల్లారపు నాగేశ్వరావు, హుస్సేన్ నాయక్ రూరల్ ఓబీసీ అధ్యక్షులు కట్టా సోమయ్య, వీరమల్ల గణేష్, సుమన్ నాయక్, లాలు, టియూఎఫ్ నాయకులు మంజూర్ అలీ, ఇజ్జగాని రవి గౌడ్, ఎస్ఏ జలీల్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్యూఐ భార్గవ్, సదా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చీదర శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటి

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని బెండలపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీదర శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం బెండలపాడు గ్రామంలో వారి కుటుంబ సభ్యులు దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని శ్రీను చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల నాయకులు సూర వెంకటేశ్వర్లు, వంకాయలపాటి బాబురావు, మహమ్మద్ చోటు, మంద అనీల్, బండి రాము, వర్సా వీరభద్రం, కారం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## నవరాత్రులు ముగించుకొని నిమజ్జనం బయలుదేరిన అమ్మవారు

**చంద్రుగొండ , సూర్య (వేంజర్న్యూన్ )–** దసరా నవరాత్రుల పునస్కరించుకొని చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామంలో ఇనుముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9 నవరాత్రులు ముగించుకొని గురువారం అమ్మవారు నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన శోభాయాత్ర ముందు డీజే డబ్బు వాయిద్యాలతో భక్తులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ శోభాయాత్ర లో గ్రామస్తులు పాల్గొన్నారు.



# రానున్న ఐదు రోజుల్లో మళ్ళీ భారీ వర్షాలు..

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ గురువారం జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేసిందని ఈ క్రమంలోనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాలు కురిసేటప్పుడు వ్యవసాయ పనులకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని సూచించారు.బయటకు వెళ్ళు వారు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు.

# మానవత్వం చాటుకున్న చేయూత ట్రస్ట్



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని గౌతంపురం కాలనికి చెందిన పున్నమ్మ అనే నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె అనారోగ్యం కారణంతో మంచంలో ఉండగా సమాచారం తెలుసుకున్న మోరంపల్లి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు గురువారం ఆమె నివాసానికి వెళ్లి రూ 4 వేలు అందించి మానవత్వం చాటుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న సమయంలో చేయూత ట్రస్ట్ సభ్యుడు రిటైర్డ్ ఏఎస్ఐ సత్యనారాయణ రూ 3 వేలు అందించి మానవత్వం చాటుకున్నారు.విద్య,వైద్య రంగాలను ఎంచుకొని నిరుపేద కుటుంబానికి చెందినవారికి చేయూత ట్రస్ట్ ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలబడుతుందని పలువురు అన్నారు.ఆర్థిక సహాయాన్ని అందించిన వారికి పున్నమ్మ కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కె నాగిరెడ్డి, సెక్రటరీ జెక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, సభ్యులు బీజ్జం వెంకటరామిరెడ్డి, సెనగ మల్లేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..

### మహా అన్నదానంలో భారీ జనం



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** –పట్టణంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గత ఎనిమిది రోజులుగా దారా మల్లికార్జునరావు కాంప్లెక్స్ నందు ఏర్పాటుచేసిన దుర్గమ్మ మండపం అమ్మవారికి అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జున రావు మెచ్చాకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు ఈ క్రమంలోనే గాంధీ బొమ్మ సెంటర్లో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపంలో జరిగిన మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా ఆయనే వడ్డించారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు, ఆర్యవైశ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్,యువజన నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, పసుమర్తి వీరేశ్వర రావు, భూక్య రాజు, కమిటీ సభ్యులు ధారా ప్రసాద్, దారా శ్రీనివాసరావు, (రైస్ మిల్ ) దారా చంద్రశేఖర్ (గోదాం ) పాల్గొన్నారు.

# వెంకట రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని కాకర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.మండల కేంద్రంలో వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు,జిల్లా యువజన నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు),కాకర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి లింగారావు,వందనపు సత్యనారాయణ,ముత్తినేని గోపి,పాతర్లపాటి సతీష్,కొక్కుల వెంకన్న,మిరియాల కిరణ్ కుమార్,మెంతులు కృష్ణ,నర్వనేని పుల్లారావు,వేల్పుల నరసింహారావు,మోదుగు రామకృష్ణ,హాతిరామ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ బికేష్ వి పాటిల్ గురువారం సాయంత్రం ఆకస్మికంగా పర్యటించారు. మండలంలో పాడి పరిశ్రమతో పాటు, మునగ సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్న లక్ష్యంతో పర్యటించి రైతులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా తొమ్మిదోమైలుతండా పంచాయతీ తంగెళ్లకండా గ్రామంలో మొక్కజొన్న సాగును పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. అనంతరం బేతంపూడి పంచాయతీలో పర్యటించి పాడి పరిశ్రమ, చేపల చెరువు నిర్వహిస్తున్న బేతంపూడికి చెందిన రైతు అశోక్ను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు మునగ సాగుకు రైతులు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఉత్పత్తితో పాటు ఆదాయం కూడా వస్తుందని సూచించారు. జిల్లాలో లక్ష ఏబై ఎకరాల మునగ సాగు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రావు, మండల వ్యవసాయాధికారి అన్నపూర్ణ, ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్, ఏఈవో రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

### అధికారం శాశ్వతం కాదు చేసిన అభివృద్ధే శాశ్వతం

### కెసిఆర్ సారథ్యంలో పామాయిల్‌కు మహార్దశ

### నియోజకవర్గ అభివృద్ధి పెద్దపీట వేస్తూ నిధులు ఇచ్చారు: మెచ్చా





**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ రైతుల కోసం కెసిఅర్ ప్రభుత్వంలో రూ.36కోట్ల నిధులు మంజూరు చేయించి అప్పటి ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణా రెడ్డితో కలిసి గత ఏడాది జూలైలో కొబ్బరికాయ కొట్టి 2.5మెగా వాట్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అయితే పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధమైన సందర్భంగా నేడు సందర్శించినట్లు అదే సమయానికి జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్ అక్కడికి రావడంతో వారిని మర్యాదపూర్వకంగా కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూడాలని మెచ్చా కోరారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ రైతులకు ఎంతగానో ఉపయోగపడే పనులను బిఆర్ఎస్ పాలనలో తెచ్చుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీనీ కెసిఅర్ ప్రభుత్వంలోనే తెచ్చుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే ఇక్కడ ప్రారంభించిన రూ.36కోట్లతో 2.5 మెగా వాట్ పవర్ ప్లాంట్ పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదని చేసిన పనులే శాశ్వతమని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గానికి ఏది కావాలన్నా కెసిఅర్ వెంటనే మంజూరు చేశారని, అలాగే ఆయన ఇచ్చినన్ని నిధులు మరెవరూ ఇవ్వలేదని ఇవ్వబోరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకన్న బాబు, అశ్వారావుపేట టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, తాళం సూరి బాబు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మోహన్, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, భూక్యా రాజు తదితరులు ఉన్నారు.

# గ్రామానికి చేయూతగా ఐటిసి ఉద్యోగులు

### పంచాయతీ పరిధిలో పలు సామాజిక సేవలకు శ్రీకారం



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)** మండలంలోని నాగినేనిప్రోలు పంచాయతీ పరిధిలోని స్థానిక ఐటీసీ ఉద్యోగులు గ్రామానికి సామాజికంగా తోడ్పాటునందిస్తూ,చేయూతగా మేము సైతం అంటూ ముందడుగు వేస్తున్నారు.అందులో భాగంగానే గతంలో బస్టాండ్ కూడలిలో ప్రయాణికుల సౌకర్యార్థంనిమిత్తం అధునాతనమైన బస్టాప్ నిర్మాణం అలాగే గ్రామంలోని అసువులుబాసిన ఎందరో అభాగ్యుల అవసరానికి ఫ్రీజర్ బాక్స్%ళి%శవపేటిక%ఱ% నూతనంగా గ్రామంలోని ఆధ్యాత్మిక ఊరేగింపు కార్యక్రమాలకు ఉపయోగపడేలా దైవరథాన్ని అందుబాటులో ఉంచుతూ తమ ఔదర్యాన్ని చాటుకుంటున్నారు.అలాగే ఇలాంటి సామాజిక సేవాకార్యక్రమాలు ఇప్పుడే కాకుండా మునుముందు వివిధ రకాలుగా గ్రామానికి గ్రామప్రజలకు ఉ ఎ యా ా ఎ ఎ డ ే లా ముందుకుసాగుతామని వారంతా సామాజిక బాధ్యతగా చెప్పడంపట్ల గ్రామానికి వారు అందిస్తున్న పలు సామాజిక సేవాకార్యక్రమాలకుగానూ గ్రామపంచాయతీ అధికారులు, ప్రజలు వారిని అభినందిస్తున్నారు.

# విందుల పేరుతో సింగరేణి సొమ్ము వృధా చేయొద్దు - సిఐటియు



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–** దసరా పండుగ సందర్భంగా సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాలలో మైన్స్ డిపార్ట్మెంటులలో విందు భోజనాలు ఏర్పాటు చేయాలని కార్మిక కుటుంబాలలో సంతోషాన్ని చూడాలని మంచి ఉద్దేశంతో అన్ని ఏరియా జీఎం లకు ఆదేశాలు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. యాజమాన్యం మంచి ఉద్దేశంతో చేసిన ఈకార్యక్రమానికి కార్మిక కుటుంబాలలో సంస్థ పై చులకన భావం ఏర్పడుతుందని దీనివల్ల సంస్థ బదనాం అయ్యే పరిస్థితి ఉంటుందని అన్నారు . సింగరేణి సంస్థ సొమ్ము వృధా అవడమే కాకుండా కోటి రూపాయల ఖర్చుతో కోట్లాది అవమానాలు కోరి తెచ్చుకున్నట్లు అవుతుందని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్ పై పునరాలోచించి కార్మిక కుటుంబాలకు చేరువ కావాలంటే ప్రతి కుటుంబంలో సంతోషాన్ని చూడాలనుకుంటే ప్రతి ఉద్యోగికి దసరా పండుగ సందర్భంగా కేజీ స్వీట్ బాక్స్ అందజేసి కార్మిక కుటుంబాల మన్నలను పొందాలని దీనికి నిదర్శనం “ఒకే కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం” దీనికి చేరు అవుతుందని అని అన్నారు. దసరా పండుగ సందర్భంగా కార్మికు కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేయాలని యాజమాన్యాన్ని ఈ సందర్భంగా కోరారు.

# మిషన్ భగీరథ కార్మికుల ధర్నా

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**





వైరా నియోజకవర్గ కేంద్రంలో రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని మిషన్ భగీరథ పథకం వద్ద కార్మికుల వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలు వేతనాలు చెల్లించాలని హెడ్ వర్క్ వద్ద నీటి సరఫరా బంద్ చేసి మిషన్ భగీరథ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు దీంతో 12 మండలాలకు త్రాగునీటి సరఫరా బంద్ అయింది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 600 మంది కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో త్రాగునీటి కోసం స్థానిక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకులు మద్దెల రవి మాట్లాడుతూ ఎల్ అండ్ టి కంపెనీ లో 600 మంది కార్మికులు పనిచేస్తున్నారని మిషన్ భగీరథ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దసరా పండుగ సైతం పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్మిక సంఘం నాయకులు రేపాకుల శ్రీనివాస్ ఉబ్బన వేణుబాబు నారాయణ సిఐటియు కార్మిక సంఘం నాయకులు రాంబాబు అమరనేని కృష్ణ, అనుమోలు రామారావు వెంకయ్య కార్మికులు పాల్గొన్నారు.

## మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ అధ్యక్షులుగా జి మహేష్ ఎన్నిక



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 10 :**
మండల గ్రామ పంచాయతీల కార్యదర్శుల ఎన్నిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం యూనియన్ అధ్యక్షులుగా జి మహేష్ ను వారు ఎన్నుకోవడం జరిగింది అందులో భాగంగా గౌరవ అధ్యక్షులుగా కె రాంప్రసాద్ ఉపాధ్యక్షులుగా సీ హెచ్ నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా భూక్యా సైదులు నాయక్ ట్రెజరర్ వై శ్రీను జాయింట్ సెక్రెటరీ జే సుధారాణి కార్యవర్గ సభ్యులుగా పి శ్రీనివాసరావు జె లక్ష్మణరావు కె రమేష్బాబు ఎస్ రేవతి ఎ నర్మదా లను వారు ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.

## నేడు బోనకల్ మండలంలో డిప్యూటీ సీఎం 'భట్టి' పర్యటన




**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ పరిధిలో గల గోవిందాపురం ఎల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాల సముదాయ భవనాలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం ఉదయం 11 గంటలకు శంకుస్థాపన చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ముఖ్య నేతలు, అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు విద్యావంతులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం ను కలిసిన

### -పాలేరు కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు రావెళ్ళ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి. చిదంబరం ను పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు,మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు కలిసి సన్మానించారు.గురువారం హైద్రాబాద్ లో ఓ పర్యటన కు వచ్చిన సందర్భంగా ఆయన ను కలిశారు.అదే విధంగా రాష్ట్ర మాజీ మంత్రి కె.జానారెడ్డి ని కలిశారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకుమల్లి సీతయ్య మృతికి నున్నా నాగేశ్వరరావు నివాళులు



**సూర్య (మేజర్ న్యూస్):**
ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందిన చెరుకుమల్లి సీతయ్య చిత్రపటానికి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి చెందిన చెరుకుమల్లి సీతయ్య వైరా ఐఎంఎల్ డిపోలో సేల్స్ రిప్రజెంటేటివ్ గా పనిచేస్తూ వైరాలో స్థిరపడ్డారు. సెప్టెంబర్ 28వ తేదీన విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందారు. గురువారం దిశ దిన కార్యక్రమం సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తాల్లపల్లి కృష్ణ, వైరా టౌన్, కొణిజర్ల మండలాల కార్యదర్శులు సుంకర సుధాకర్, చెరుకుమల్లి కుటుంబరావు చెరుకుమల్లి సీతయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. విరితోపాటు వైరా పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు, గొల్లపూడి ప్రకాశరావు, డివైఎఫ్ఐ వైరా డివిజన్ మాజీ కార్యదర్శి వర్మ, పలు రాజకీయ పార్టీల నాయకులు, బంధువులు, స్నేహితులు, తదితరులు నివాళులు అర్పించారు.

## డిప్యూటీ సీఎం భట్టి పర్యటనను విజయవంతం చేయాలి

### - బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం బోనకల్ మండలంలో పర్యటించనున్న తెలంగాణ డిప్యూటీ సీఎం, ప్రణాళిక, ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయాలని బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల పరిధిలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ భవన సముదాయాలకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నారని అనంతరం మధిర నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా పాలనపై ఆయన సభలో ప్రసంగించనున్నారని పేర్కొన్నారు. కావున బోనకల్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, సానుభూతిపరులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## యువ సేవ సమితి ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూపింగ్ అండ్ బ్లడ్ టెస్ట్ శిబిరం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
నాగుపల్లి గ్రామంలో నవోదయ కమిటీ , అమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలు ఉత్సవాల్లో భాగంగా గురువారం నాగుపల్లి గ్రామంలో యువసేవ సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. బ్లడ్ టెస్టింగ్ , బ్లడ్ గ్రూపింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నవోదయ కమిటీ అధ్యక్షులు అండ్ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు లకావత్ కేశవ మాట్లాడుతూ యువసేవ సమితి వారు ఇలాంటి కార్యక్రమాన్ని మా గ్రామంలో వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించినందుకు మా గ్రామ ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవా దాలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో యువసేవ సమితి వ్యవస్థాపకులు జొన్నగట్ల రాజు, అధ్యక్షులు పుట్టా నితిన్ ఇన్చార్జులు ఈదుల ప్రిన్స్, అయినప్పుడు సాయికుమార్, చిట్లూరి వెంకీ, కంచర్ల సుకన్య, సోమవరపు సౌజన్య యువసేవ సమితి సభ్యులు మల్లెల వెంకి , పూర్ణ కంటిశ్యామ్, బాలమర్తి ప్రవీణ్, యువ సేవా సమితి ఖమ్మం సభ్యులు కంచర్ల విష్ణు, పంజ రామ్, చిలుకూరి మౌనిక, కోట సలోమి, గొలగట్టు దేవమణి, సందీప్, బానోతు గణేష్, బానోత్ విగ్నేష్, లకావత అజయ్ తదితరులు పాల్గొన్నారు..

## పానెం హర్షితకు ఆర్థిక సహాయం అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని లిదిద్దేపూడి గ్రామానికి చెందిన పానెం శ్రీహర్షితకు వైద్య విద్యను అభ్యసించడానికి సీటు రావడం జరిగింది, కానీ హర్షిత చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడం వలన తాత అయిన కొనకంచి జోజి, ప్రకాశమ్మ దగ్గర మనవరాలను పెంచడం జరిగింది ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది కళాశాల హాస్టల్ ఫీజుతో పాటు ఇతర ఖర్చుల నిమిత్తం నగదు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న వైరా పట్టణ చెందిన క్రీ :శే శ్రీమతి అయిలూరి లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమార్తె శీలం కిరన్మయి పది వేలు యు యస్ ఏ. అయి లూరి జగన్మోహన్ రెడ్డిలిచేతుల మీదు గా ఇవ్వడం జరిగింది.వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్న రాజశేఖర్ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థి పానెం శ్రీహర్షితను శాలువాతో సత్కరించి అనంతరం బొర్రా యూత్ సభ్యులు దాతృత్వంతో ఇచ్చిన 22,500/- మొత్తం కలిపి 32,500 అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుల శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి, పొదిల హరినాథ్. మత్స్య సహకార సొసైటీ అధ్యక్షులు ఎస్కే రహీం ,నాళ్ళ రమేష్, ఊరుకొండ శీను, జాలాది రామకృష్ణ, ముత్యాల కోటి, నంద్రు నాగరాజు, వీరంశెట్టి సీతారాములు, గుగులోత్ వెంకట్, మోరు శ్రీకాంత్, గరిడేపల్లి సాయి కిరణ్, దంతాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఆరోగ్యం

## -బోనకల్‌లో ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

## -మండల ప్రాథమిక వైద్యాధికారి డా. స్రవంతి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):** యోగాతో మానసిక ఆరోగ్యం బాగుంటుందని మండల ప్రాథమిక వైద్యాధికారి డా. స్రవంతి అన్నారు. గురువారం బోనకల్ లోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు గోవిందాపురం, ఆళ్లపాడు, చిరునోముల గ్రామాల్లో మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసిక సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. స్రవంతి మాట్లాడుతూ యోగ మానసిక బలాన్ని పెంచే స్వీయ నియంత్రణ భావాన్ని బలపరుస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవ ంతమైన మనసు ఉంటుందన్నారు. ఆహార పరిశుభ్రత కచ్చితంగా మనసును ప్రభావితం చేస్తుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరి మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించే రక్షించే చర్యలను నడపడానికి మానస ఆరోగ్యం ప్రజలందరికీ ప్రాథమిక మానవ హక్కు అన్నారు. ప్రతి ఒక్కరూ ఎవరు, ఎక్కడ ఉన్నా మానసిక ఆరోగ్యం అత్యంత స్థాయిని పెం పొందించే హక్కు ఉందన్నారు. మానసిక ఆరోగ్యం వృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ యోగ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఆరోగ్య కేంద్రంలో మానసిక రోగులకు ఓపి సేవలలో అవగాహన కల్పించడ ంతోపాటు మానసిక రుగ్మతలపై ఖమ్మంలోని ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేసి వారికి ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తెలియ టెలి మానస్ 14416 సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ, ఏఎన్ఎం శివరాణి, బ్రీడింగ్ చెకర్ వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా టిఎన్జీవోస్ రఘునాధపాలెం యూనిట్ ఎన్నిక..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్10)మండల నుండి టిఎన్జీవోస్ కేంద్రసంఘం ఆదేశానుసరం జిల్లా అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కామేపల్లి,సింగరేణి , రఘునందపాలెం మండలాల యొక్క టిఎన్జీవోస్ యూనిట్ ఎన్నికలు జరిగాయి. ఎంతో ప్రతిష్టత్మక మైన టిఎన్జీవోస్ యూనిట్ ఎన్నికలకు గుమ్మడి మల్లయ్యగారు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.ఈ ఎన్నికల్లో నామినేషన్లు ఎవ్వరూ వెయ్యకపోవడంతో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి ప్రకటించారు.యూనిట్ అధ్యక్షునిగా మెట్టు వీరయ్య జనరల్ కార్యదర్శిగా జాబిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారిగా మహమ్మద్ ఫజల్ లతో పాటు మరో 12 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం మూడు సంవత్సం ాలపాటు కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ సభ్యులు జడ్ ఎస్ జయపాల్, విజయకు మార్.. కొమరగిరి దుర్గాప్రసాద్..జిల్లా నాయకులు, సగ్గుర్తి ప్రకాశరావు, గుంటుపల్లి శ్రీనివాస్,రమేష్ వైరా యూనిట్ అధ్యక్షులు ప్రవీణ్, రఘునాధపాలెం యూనిట్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు...

**నూతన కమిటీని అభినందించిన టి ఎన్ జి ఓస్ జిల్లా నేతలు ...**



ఏకగ్రీవంగా ఎన్నికైన రఘునాధపాలెం యూనిట్ నూతన కమిటీ సభ్యులను జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడు తూ..సంఘ భాద్యులు ఉద్యోగుల సమైక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతీ నాయకుడు ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగి వుంది వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేయాలని కోరారు. ప్రతీ ఉద్యోగి సంఘం యొక్క ఉన్నతి కోసం పాటుపడాలని కోరారు. జిల్లా స్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి, రాష్ట్ర స్థాయిలోని సమస్యలను కేంద్ర సంఘం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# ఎస్జీటీ కొలువులో గ్రామీణ వైద్యుని కుమార్తె...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్10)మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యుడు షేక్ సర్దార్ కుమార్తె షేక్ రిజ్వానా ఎస్జీటీ కొలువు దక్కించుకుంది. జిల్లాలో స్థాయి 74 ర్యాంకు, బీసీఈ క్యాటగిరిలో మూడో ర్యాంకు సాధి ంచిన రిజ్వానా ఎస్జీటీ తెలుగు విభాగంలో ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. కారేపల్లిలో ఆర్ఎంపీగా పని చేస్తున్న సర్దార్, నస్రీన్ దంపతులు తన ఇద్దరు కుమార్తెలను చదివించాడు. పెద్ద కుమార్తె అయిన రిజ్వానా కారేపల్లి మోడల్ స్కూల్‌లో పదోతరగతి 9.3 గ్రేడ్ పాయింట్లు సాధించింది. ఖమ్మంలోని కృష్ణవేణి కళాశాలలో ఇంటర్ పూర్తిచేసిన రిజ్వానా, ఖమ్మం డైట్ కళాశాలలో టీటీసీ చేసింది. డీఎస్సీ మొదటి ప్రయత్నంలోనే ఉపాధ్యాయుకాలిగా ఎంపికై తన సత్తాచాటుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదిగా టీచర్ ఆర్డర్‌ను తీసుకుంది.

# మృతి చెందిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సాయం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్010)మండలం గుట్ట కింది గుంపుకు చెందిన ఉండం సూర్యనారాయణ సుగుణ దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ తాను సొంతంగా గురువారం బాధిత కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు .యువజన కాంగ్రెస్ నాయకుడు ధరావత్ వినోద్ నాయక్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే,కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుగులోత్ భీముడు,షబ్బీర్,ఎస్కే జానీ, గౌస్ పాషా, ఉండం రాఘవులు,లక్ష్మీ నర్సు, మాజీ సర్పంచ్ ఉండం ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలి

## -ఎంపిడిఓ, తహసీల్దార్లకు సిపిఐ వినతి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పంచాయతీ కార్యదర్శులు నిష్పక్షపాతంగా అర్హులైన పేదలను ఎంపిక చేయాలని ఎంపిడిఓ మిట్టపల్లి రవికుమార్ కు, ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేయాలని తహసీల్దార్ కార్యాలయ యుడిసి బొడ్డుపల్లి ఉపేందరరావులకు సిపిఐ మండల సమితి అధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ లతో కలిసి వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయలేదన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు పంపిణీ చేయకపోవడంతో నిరుపేదలకు సబ్సిడీ బియ్యం, సంక్షేమ పథకాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన ప్రభుత్వంలో సెప్టెంబరు 17, అక్టోబర్ 2న రేషన్ కార్డుల దరఖాస్తులు తీసుకుంటామని ప్రభుత్వం నేటికి ఆ ప్రక్రియ చేపట్టలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఒక్క సారి ఇందిరమ్మ కమిటీలు, మరోసారి పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీలు, ఆశాలు ఎంపిక చేస్తారని ప్రజలను గందరగోళ పరిస్థితులను సృష్టిస్తున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇళ్ల లబ్ధిదారుల్లో నిజమైన అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పంచాయతీ కార్యదర్శులు నిష్పక్షపాతంగా అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఏలూరి పూర్ణచంద్రరావు, యంగల పెద్ద రమేష్, తోటపల్లి ఆనందరావు, సిపిఐ నాయకులు కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు, వంగాల తిరుపతిరావు, బెజవాడ ధనమూర్తి తదితరులున్నారు.

# ""పే బ్యాక్ టు సొసైటీ" ఆధ్వర్యంలో మెడిసిన్ విద్యార్థినికి ఆర్థిక సహాయం



**వైరా.సూర్యమేజర్ న్యూస్:-** వైరా మున్సిపాలిటీ దిద్దిపుడి కి చెందిన శ్రీహర్షిత ప్రభుత్వ గురుకులాల్లో ఇంటర్ వరకు చదివి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎమ్ బి బి ఎస్ సీటు సాధించి, కనీసం ఫీజు కట్టలేని వార్తను చూసిన "పే బ్యాక్ టు సొసైటీ" స్థాపకులు జంగం లక్ష్మణ్ రావు స్పందించి ప్రసార మధ్యమాల్లో ఒక వార్త పత్రికలో వచ్చిన న్యూస్ చూసి ఉద్యోగుల దాతల సహాయం కోసం ఫోకస్ చేయడంతో దాతలు స్పందించి ముందుకు వచ్చి సహాయం చేయడం జరిగినది. వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆసరాగా ఏర్పాటు చేసిన "పే బ్యాక్ టు సొసైటీ" తరపున వారి సభ్యులు సర్కిల్ ఇనస్పెక్టర్ డి ప్రతాప్, డా నవ్యకాంత్, డి జగదీశ్, కె విజయ్, డి రవికుమార్ , ఏండి నూరుద్దీన్ మొదలగు వారు అందించిన ఆర్థిక సహాయాన్ని సొసైటీ స్థాపకులు & బాధ్యులు జె లక్ష్మణ్ రావు, చి హెచ్ కనకయ్య, గూడ సాయిబాబు, బలమెల మోహనరావు, కె యోహాను తదితరులు "శ్రీహర్షిత" ను సన్మానించి, పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగినది.

# ఇంటి కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాలలో వంట

-ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడి నిర్వాకం

-మధ్యాహ్న భోజన కార్మికుల తో బిర్యానీ చేయించిన వైనం






**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ పాత సెంటర్ లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నిర్వాకం స్థానికంగా చర్చనీయాంశం అయింది .ప్రధాన ఉపాధ్యాయుడి ఇంటి కార్యక్రమానికి వంటలను పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులతో చేయించడం చర్చనీయాంశంగా మారింది. దసరా సెలవుల రోజులలో పాఠశాల నందు వంట ఎలా చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయుడి ఇంట్లో వేడుకకు పాఠశాలలోని వంట గదిని ఎలా వాడతారని సిబ్బంది పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇదే పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడి పై విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్ళారని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయి. అధికారులకు సమాచారం ఇవ్వకుండా సొంతంగా పాఠశాలకు సెలవు ప్రకటించటం అప్పట్లో దుమారం రేగింది. ఆ విషయం పై అధికారులు విచారణ చేపట్టి విధుల నుంచి తొలగించారు. కోర్టు అనుమతితో మరలా విధుల్లోకి చేరారు. అయినా అతను వైఖరిలో ఏ మాత్రం మార్పు రాలేదని పట్టణ ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో ఇప్పుడు మరోసారి ఉపాధ్యాయుడి పై విమర్శలు రావడం అతని అహంకారానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎం.ఈ.ఓ వివరణ:::ఈ విషయం గురించి మండల విద్యాశాఖాధికారి రాజేశ్వరరావును వివరణ కోరగా జరిగిన సంఘటన యదార్థం అని తెలుపుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిత్తలూరి ప్రసాద్ కి, మిడ్ డే మీల్స్ సొసైటీ కి క్రమశిక్షణ చర్యలో భాగంగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, పై అధికారులకు నివేదిక పంపామని తెలిపారు.

# మెరుగైన విద్యుత్ అందించటమే ప్రభుత్వ ధ్యేయం.. నంబూరి



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
రైతులకు, గృహ వినియోగదారు మెరుగైన విద్యుత్తును అందించుట కొరకు 5 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్స్ సంబంధించిన బ్రేకర్ ను ఏర్పాటు చేశామని డీ ఈ ఆపరేషన్ నంబూరి.రామారావు తెలిపారు.పెద్దగోపతి సబ్ స్టేషన్ ఆపరేషన్ పరిధిలోని విద్యుత్తును అధికమించేందుకుగాను ఒక కోటి 20లక్షలతో ఏర్పాటు చేసిన 5 ఎం వి ఏ బ్రేకర్ ను డి ఈ రామారావు,డి ఈ ఎం ఆర్ టి భద్రు పవార్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...రోజు రోజుకు విద్యుత్తు వినియోగం పెరిగిపోతోందని పెద్దగోపతి సబ్ స్టేషన్ పరిధిలో చిన్నగోపతి,అమ్మపాలెం, రాజ్యతండా,తనికెళ్ల, బొడియతాండ,తుమ్మలపల్లి, అన్నవరం, రామ నరసయ్య నగర్ గ్రామలతోపాటు,మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ కు, గృహములు,వాణిజ్యం,అంతేకాకుండా అగ్రికల్చర్ కు విద్యుత్ వినియోగం పెరుగుతున్న క్రమంలో మెరుగైన విద్యుత్తు ను సరఫర చేయుటకై కొత్త బ్రేకర్ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఈ తిలక్,రాందాస్,పెద్దగోపతి పరిధి ఏ ఈ రాయల.సురేష్,సిబ్బంది పాల్గొన్నారు.

# జాయ్ ఫామిలీ కిట్టి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబురాలు





**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
జాయ్ ఫామిలీ కిట్టి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబురాలు చాలా ఘనంగా ఆట పాటలతో కోలాటాలతో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రతాపని శైలజ మాట్లాడుతూ 9 వ రోజు సద్దుల బతుకమ్మ 9 రకాల నైవేద్యాలు వడిబియ్యం పోసి బతుకమ్మని సాగనంపు తారు ఇది ఆనవాయితీ అని తెలియ చేశారు . ఈ కార్యక్రమంలో కొల్లూరు ఉష , ఒలేటి ప్రవంతి , దాచేపల్లి సృజన , దేవరశెట్టి శైలజ , యక్కల లక్ష్మీ , ప్రసన్న , యక్కల కన్య సుప్రియ సృజని సునీత , సుధ తదితరులు పాల్గొన్నారు .

# టీఎన్జీవోస్ రఘునాధపాలెం యూనిట్ కోశాధికారిగా

## - మహమ్మద్ ఫజల్ ఎన్నిక



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
టీఎన్జీవో కేంద్ర సంఘం ఆదేశానుసారం జిల్లా అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో కామేపల్లి మండలం రుక్కితండా గ్రామపంచాయతీకి కార్యదర్శి మహమ్మద్ ఫజల్ ను జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మహమ్మద్ ఫజల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి అభ్యున్నతి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఫజల్ ను పలువు రు ఉద్యోగులు అభినందించారు.

# వరదల్లో నష్టపోయిన ప్రజలకు నష్ట పరిహారం ఇప్పించడంలో విఫలం

-సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో

-సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,- సిపిఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
నగరంలో గురువారం ఖమ్మం 3 టౌన్ ప్రాంతం ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్‌లో వరదల్లో నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని, బాధితులకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం చాలా మందికి బ్యాంకులలో ఇంకా డబ్బులు పడని వారికి వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ చేయాలని సిపిఎం 3 టౌన్ కమిటి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్‌లో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్‌జెసి కృష్ణ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు నూనె శశిధర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు శంకుస్థాపనలకు ఇచ్చే ప్రాముఖ్యత వరదల్లో నష్టపోయిన ప్రజలకి నష్ట పరిహారం ఇప్పించటంలో చొరవ చూపించడం లేదని అన్నారు. జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద ఎంతో నమ్మకంతో గెలిపిస్తే కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ప్రజలను పట్టించుకునే స్థితి లేదని విమర్శించారు. వరదల్లో నష్టపోయిన వారికి నష్ట పరిహారం రు.16,500/- కే పరిమితం చేసి కొంత మందికే డబ్బులు బ్యాంకుల్లో జమ చేశారు. మిగిలిన వారికి ఇంకా బ్యాంకుల్లో జమ కాలేదన్నారు. నష్ట పరిహారం జమ కానివాళ్ళు మున్సిపల్ అధికారులు దగ్గరికి పోయి నష్ట పరిహారం చెల్లించాలని బాధితులు అడిగినా, మున్సిపల్ అధికారులు పట్టించుకునే స్థితి లేదన్నారు. అందు కోసం దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలు ఈ నెల 16వ తారీఖున ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం పెంచాలని జరిగే ధర్నాలో పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, ఎం.ఎల్.మాస్ లైన్ నాయకురాలు ఝాన్సీ సిపిఐ నాయకులు వీరభద్రం, కార్పోరేటర్లు ఎల్లంపల్లి వెంకటరావు, రుద్రగాని ఉపేందర్, తోట ఉపేందర్, ప్రసన్న, మాటేటి నాగేశ్వరరావు, సిపిఎం 3 కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్.కే.బాబు, రంగు హనుమంతాచారి, మహిళా సంఘం నాయకురాలు అమీనా, రాజు, సిపిఎం జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, సుదర్శన్, రబ్బాని, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు రాష్ట్ర జిల్లా కమిటీల్లో కల్లూరుకు ప్రథమ స్థానం



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 10 :**
పి ఆర్ టి యు రాష్ట్ర జిల్లా కమిటీలకు ఇటీవల జరిగిన నూతన కమిటీల ఎంపికల్లో కల్లూరు మండలానికి ప్రథమ స్థానం కల్పించారు పిఆర్టియు రాష్ట్ర కమిటీల్లో కల్లూరు మండలం నుంచి పెద్ద కోరుకొండి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామ రాధాకృష్ణమూర్తి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా ఎంపికైనారు రాష్ట్ర కమిటీలు ఉపాధ్యక్షులుగా ఎండి మౌలాలి జడ్పీహెచ్ఎస్ పేరువంచ పట్టాన్ రహీం ఖాన్ జడ్పీహెచ్ఎస్ వేములపాటి సత్యనారాయణ రెడ్డి పి ఎస్ ఎన్ఎస్పి కల్లూరు ప్రధాన కార్యదర్శిగా డి ఏసురత్నములు ఎంపికైనారు ఇక జిల్లా కమిటీలు ఉపాధ్యక్షులుగా బోబోలు శ్రీనివాసరావు చంద్రుపట్ల పిఎస్ కార్యదర్శులుగా బీరవల్లి శ్రీనివాసరావు చంద్రుపట్ల జడ్పీహెచ్ఎస్ బి రాములు, జడ్పీహెచ్ఎస్ బత్తులపల్లి పై విధంగా రాష్ట్ర కమిటీ లో ఐదుగురు జిల్లా కమిటీలో ముగ్గురికి అవకాశం కల్పించారు మండలానికి పై కమిటీల్లో అధిక ప్రాధాన్యత ఇచ్చినందుకుగాను కల్లూరు మండల పిఆర్టియు కమిటీ తరపున రాష్ట్ర జిల్లా కమిటీ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు అదే విధంగా 2024 డీఎస్సీలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## సద్దుల బతుకమ్మ, దసరా పండగ శుభాకాంక్షలు తెలిపిన మడత దంపతులు



ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్)– ఇల్లందు మున్సిపల్ మాజీఛైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్ దంపతులు పట్టణ ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, భక్తి, శ్రద్ధలతో జరుపుకునే సద్దుల బతు కమ్మ, దసరా పండుగలను ప్రజలు ఆనందో త్సవాలతో జరుపుకోవాలని, దుర్గామాత ఆశీస్సులు ప్రజలపై ఉండాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ



ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:– మండల పరిధిలోని కమల పురం గ్రామపంచాయతీ అయ్యగారి పల్లి గ్రామంలో గురువారం సద్దుల బతుకమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించారు.ఆ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మహిళలు,ఆడపడుచులు, చిన్నారులు రంగు రంగుల పువ్వులు తో బతుకమ్మ ను తయారు చేసి ప్రత్యేక పూజలు చేసి ఆట పాటలతో కోలాటాలతో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అంతా ఒక్క చోట చేరి బతుకమ్మ పండుగ ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు వితరణ నిర్వహించి బతుకమ్మల ను నిమజ్జనం చేశారు.

# సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రకాశం స్టేడియంలో సింగరేణి బతుకమ్మ, ఫ్యామిలీ డే సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ములో సింగరేణి సేవా సమితి సభ్యులు, మహిళలు బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డైరెక్టర్ (ఈ,ఎం) ,(ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ,ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్, డి.హరిణి సత్యనారాయణ రావు , జి .సునితా వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఒక్కొక్క రోజుకి ఒక్కొక్క పేరుతో ముద్దుగా పిలుచుకుంటారని, ఈ రోజు బతుకమ్మను వేపకాయల బతుకమ్మ అంటారని, ఆఖరున సద్దుల బతుకమ్మ తో ఈ సందోహం పూర్తవుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో తెలంగాణ నేపథ్యం, సాంస్కృతిక వైవిధ్యం ప్రతిబింబించేలా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిం చుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపి ఈ బతుకమ్మ సంబురాలను ప్రారంభిస్తున్నట్లు లాంఛనంగా ప్రకటించారు. మహిళలు గౌరమ్మను పూజిస్తూ ప్రకృతి విపత్తుల నుంచి అందరినీ కాపాడాలని ఆకాంక్షిస్తూ గౌరీ దేవికి పూజలు చేస్తారన్నారు. ప్రకృతి లో లభించే పూలను పూజిస్తూ ఆరాధించే ఏకైక పండుగ ఇదేనని అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ,



30 మందికి ప్రోత్సాహక బహుమతులు దానితో పాటు 13 సేవా సెంటర్లలో ఉత్తమ బతుకమ్మలుగా ఎంపిక చేసిన వాటికి కూడా ప్రథమ , ద్వితీయ, తృతీయ బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం (ఏఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్ వి రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియుసి) జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ రెడ్డి,జిఎం (సెక్యూరిటీ) కే.శ్రీనివాసరావు, డిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, ఏజిఎం(ఈ ,ఎం) రాజీవ్ కుమార్, పర్సనల్ మేనేజర్ లు ముకుంద సత్యనారాయణ, ప్రకాశరావు, ఏసిఎంఓ సునీలా, డివై.పిఎం లు సుశీల్ కుమార్, కే.శివ కుమార్, నాగేశ్వరరావు, జికే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అధికారులు, సేవా సెక్రటరీ కే.సుజాత, సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి, ఉత్పాదకత పెంచకపోతే ప్రమాదంలో సింగరేణి

**-బొగ్గు అమ్మకం లాభాలు అంతంతే**

**-విద్యుత్ అమ్మకాలు, ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ వల్లే ఎక్కువ లాభాలు**

**-భూగర్భంలో టన్నుకు రూ.6000 నష్టం**

**-ఓపెన్ కాస్ట్ లలో యంత్ర వినియోగం తగ్గడం విచారకరం**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్ కోసం సంస్థ ఆర్థిక స్థితి గతులపై ఉద్యోగులకు పూర్తి అవగాహన ఉండాలని సింగరేణిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో, లాభాల వాటా పంపిణీలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించిన నేపథ్యంలో గురువారం సింగ రేణి వ్యాప్తంగా ఉజ్వల సింగరేణి – ఉద్యోగుల పాత్ర అన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ముఖ్య అతిథిగా మాట్లాడి కంపెనీ ఆర్థిక పరిస్థితులను, పనితీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోకపోతే కంపెనీ మనుగడ చాలా కష్టమని, పని సంస్కృతిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి కార్మికులతో పాటు కార్మిక సంఘాలు కూడా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీకి సంబంధించిన ఆర్థిక స్థితిగతులను ఉద్యోగులతో పంచుకున్నారు. ఇప్పటి వరకు సింగరేణి సంస్థ సాధిస్తున్న లాభాలు కేవలం బొగ్గు ఉత్పత్తి వల్లనే అని చాలామంది భావిస్తున్నారని, కానీ వాస్తవానికి బొగ్గు వల్ల వస్తున్న లాభాల కన్నా ఇతరత్రా ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ వల్ల సమకూరుతున్న నిధులతోనే లాభాలు పెరిగాయన్నారు. సంస్థ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం కోసం గత నాలుగేళ్లలో అనేక విప్లవాత్మక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో సింగరేణి సంస్థ అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగేదని, ఇప్పుడుసింగరేణి సంస్థ ఆర్థిక పరపతి పెరిగినందు వల్ల బ్యాంకులు వారు సింగరేణి సంస్థకు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. గతంలో సింగరేణి సంస్థ ఎక్కువ వడ్డీలకు తెచ్చిన అప్పులను తక్కువ వడ్డీలకు ఇచ్చే బ్యాంకులకు బదలాయించడంతో వడ్డీ భారం తగ్గిందన్నారు. బకాయిల వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. సింగరేణికి బకాయిలు పడిన పలు విద్యుత్ వినియోగదారులకు సింగరేణి పరపతితో తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించడం జరిగిందని, తద్వారా సింగరేణి సంబంధించిన బకాయిలు దాదాపు 20 వేల కోట్లు వసూలు అయ్యాయని తెలిపారు. దీనివల్ల తక్కువ వడ్డీకి విద్యుత్ సంస్థలకు రుణాలు లభించడం వల్ల కోట్లాది మంది విద్యుత్ వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గిందన్నారు.కంపెనీ భవిష్యత్ కోసం చేసిన డిపాజిట్ల వల్ల వచ్చే వడ్డీ ఆదాయం రూ.900 కోట్లకు పైగా ఉంటోందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఏడాదికి సుమారు 500 కోట్ల రూపాయల లాభం సమకూరుతుందని, ఇవన్నీ కలిసి సింగరేణి సంస్థ లాభాల్లో ఉన్నట్లు కనపడుతుందన్నారు.సింగరేణి వాస్తవ ఆర్థిక పరిస్థితి తెలియక అందరూ సింగరేణి వద్ద కోట్లాది రూపాయల లాభాలు ఉంటున్నాయని భావించి తమ తమ డిమాండ్లను ముందు పెడుతున్నారని, కనీసం సింగరేణి అధికారులు ఉద్యోగులకైనా సరే వాస్తవ పరిస్థితి తెలుసుకో వాలని ఆయన పిలుపునిచ్చారు.భూగర్భంలో టన్ను బొగ్గు ఉత్పత్తికి రూ 10000 ఖర్చు అవుతుండగా, బొగ్గు అమ్మకం ధర కేవలం రూ 5000 లోపే ఉందని, టన్నుకు సుమారు రూ 5000 నుండి రూ 6000 ల నష్టం వాటిల్లుతోందన్నారు. భూగర్భ గనుల్లో ఉన్న ఎస్ డి ఎల్, ఎల్ హెచ్ డి యంత్రాలను రోజుకు కేవలం 6 గంటలు మాత్రమే వినియోగిస్తున్నారని, కనుక నష్టాలు భారీగా ఉంటున్నాయన్నారు.ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా భారీ యంత్రాల వినియోగం 24 గంటల్లో కేవలం 12 గంటలు మాత్రమే ఉంటుందని, ఈ విధంగా మొత్తం మీద చూస్తే బొగ్గు అమ్మకం ద్వారా లభించే లాభాలు దాదాపు 1 శాతం కన్నా తక్కువగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక రానున్న పోటీ మార్కెట్ లో నిలబడాలంటే సింగరేణి కార్మికులు యంత్రాలను పూర్తి సమయం వినియోగించాల్సిన అవసరం ఉందని, లేదంటే సింగరేణి సంస్థ మనుగడ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు కార్మికులకు అన్ని విషయాలు





వివరించమని ఆదేశించిన నేపథ్యంలో ఈ వాస్తవాలు వెల్లడిస్తున్నామన్నారు.సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధర కోలిండియా ధర కన్నా ఎక్కువ ఉండటం వల్ల చాలామంది విద్యుత్తేతర వినియోగదారులు సింగరేణిని వదిలి కోల్ ఇండియా బొగ్గును కొనడానికి పోతున్నారని, ఇది ఒక ప్రమాద ఘంటిక అన్నారు. కనుక సింగరేణి ఉద్యోగులంతా డ్యూటీ సమయం 8 గంటలు పూర్తిగా సద్వినియోగం చేసుకొని, యంత్రాలను పూర్తిగా వినియోగిస్తూ ఉత్పత్తులు పెంచాలని ఉత్పాదకత పెంచాలని కోరారు. కంపెనీని కాపాడుకోవాల్సిన బాధ్యత యావత్తు సింగరేణి కార్మికుల పైన అధికారులు పైన ఉందన్నారు. కార్మికులు కష్టపడటానికి సిద్ధంగా ఉంటారని, వారిని నడిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, చాలామంది అధికారులు టీమ్ వర్క్ గా పనిచేయటం లేదన్నారు. త్వరలో కంపెనీలో ఉన్న అందరూ అధికార ులతో కూడా సమావేశం నిర్వహించి వాస్తవాలు వివరించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ విభాగాలు అధికారులు కూడా విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్టు గమనిచానని అటువంటివారిని ఉపేక్షించ బోమనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య కార్మిక సంఘం తరఫున ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ , మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి సంస్థను లాభాల బాటలో తీసుకెళ్లడం కోసం తమ యూనియన్ అంకితభావంతో పనిచేస్తుందన్నారు. సింగరేణి సంస్థ నష్టాలు ఉన్నప్పుడు లాభాల్లోకి తీసుకురావడానికి కార్మికులంతా కలిసి యాజమాన్యంతో సహకరించా లని, ఇప్పుడు కూడా అటువంటి సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ శ్రీ ఎస్డి.ఎం.సుభానీ అధ్యక్షత వహించారు. జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం సింగరేణి భవన్ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎండీ ఎన్.బలరామ్ పాల్గొన్నారు.

# భారత పారిశ్రామిక చరిత్రలో రతన్ ఓ శకం

- ఆయన మృతి ప్రపంచానికే తీరని లోటు

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం (సూర్య బ్యూరో): భారత పారిశ్రామిక చరిత్రలో రతన్ టాటా ఓ శకం అని.... ఆయన మృతి ప్రపంచానికే తీరని లోటని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ రోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. వారి నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి కే కాకుండా ప్రపంచానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా వారు ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

# ఆప్తమిత్రుడు బొప్పన గాంధీ కి ఘన నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ నామ

-మిత్రుడి బొప్పన గాంధీ పాడే మోసిన మాజీ ఎంపీ నామ





ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారి బొప్పన గాంధీ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. చిరకాల మిత్రుడిని కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధిలో గాంధీ చేసిన కృషి మరువలేనిదని, పరిశ్రమను ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర విశేషమని అభినందించారు. కొద్ది రోజుల క్రితం అమెరికాలో మృతి చెందిన బొప్పన గాంధీ భౌతికకాయాన్ని గురువారం నాడు ఖమ్మం నగరంలోని బ్యాంకు కాలనీలోని సృజన అపార్ట్‌మెంట్‌లో ఉన్న వారి నివాసానికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు, నామ సోదరుడు శీతయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ కుటుంబ సభ్యులను నామ పరామర్శించి, ఆప్తమిత్రుడి పాడే మోసి తమ మధ్య ఉన్న స్నేహ బంధం ఎలాంటిదో చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, నామ కుటుంబ సభ్యులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రానైట్ యజమానులు, బొప్పన గాంధీ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# బలుసు మురళీకృష్ణ చైర్మన్ - సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంతోషం

## మెమోరియల్ టోర్నీ- 1 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

-స్నేహితుడికి గుర్తుగా క్రికెట్ టోర్నమెంట్,-ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీ కృష్ణ

-సంతోష్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం

- రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలనీ యువతకు సూచన

- తన మిత్రుడికి జరిగినట్లుగా మరెవ్వరికీ జరగకూడదని ఆకాంక్ష



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం లో నిర్వహించారు. తన మిత్రుడు సంతోష్ కు గుర్తుగా ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీకృష్ణ సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తన మిత్రుని సంతోష్ కుటుంబం హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీ కృష్ణ మాట్లాడుతూ... తన మిత్రుడు సంతోష్ తమకు దూరమై రెండు సంవత్సరాలు అవుతుందని, తనకి గుర్తుగా సంతోష్ సేవా ట్రస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు జరుగుతున్న సంతోష్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ తో తన మిత్రుడు అందరి మనసుల్లో బ్రతికే ఉంటాడని ఆకాంక్షించారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముందు ముందు మరెన్నో టోర్నమెంట్ లు జరగాలని కోరుకున్నారు. తన మిత్రుడు దూరమవడం చాలా బాధాకరమని కన్నీటి పర్యంతమయ్యారు. రోడ్డు ప్రమాదాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తన మిత్రుడికి జరిగినట్లుగా ఎవ్వరికీ జరగకూడదని భగవంతుడిని ప్రార్థించారు. భవిష్యత్ లో సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. తన స్నేహితుడి పేరుమీద నిర్వహించిన ఈ టోర్నమెంట్ ని ఎంతగానో ఆదరించినా జనాలు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకున్నారు అలాగే తన మిత్రుడు రోడ్ యాక్సిడెంట్లో చనిపోవడం వల్ల యువతకి ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ కూడా కండక్ట్ చేస్తానని అని తెలిపారు అదేవిధంగా తను కండక్ట్ చేసిన ఈ టోర్నమెంట్ కి తన మిత్రుడి కుటుంబ సభ్యులంతా కదిలి రావడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందని చెప్పారు. టోర్నీలో నెహ్రూ-11 ప్రధాన బహుమతి గా20,000 రన్నర్స్ గా సంజు లెవెల్స్ ద్వితీయ బహుమతి10,000. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ- కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య, కొనపర్తి గోపి, ఆలేటి వెంకటేష్, కొమ్ము మహేష్, కే.సాయి, భరత్ చౌదరి, అభి, నాని, హనీష్, పి.సాయి, సాయి చందు పాల్గొన్నారు.

# మృతి చెందిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సాయం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి అక్టోబర్010)మండలం గుట్ట కింది గుంపుకు చెందిన ఉందం సూర్యనారాయణ సుగుణ దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ తాను సొంతంగా గురువారం బాధిత కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు.యువజన కాంగ్రెస్ నాయకుడు ధరావత్ వినోద్ నాయక్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే,కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుగులోత్ భీముడు,షబ్బీర్,ఎస్కే జానీ, గౌస్ పాషా, ఉందం రాఘవులు,లక్ష్మీ నర్సు, మాజీ సర్పంచ్ ఉందం ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించిన

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలో కొత్త కొత్తూరు గ్రామంలో చేతి గాయంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అనంతరం కోరట్లగూడెంలో ఇటీవల మరణించిన పసుపులేటి వెంకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల ఆరెగూడెంలో మరణించిన వడ్డే లక్ష్మయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు,వడ్డే జగన్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అభివృద్ధి పనులను పరిశీలించిన..డీఎల్పీవో



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి( కారే పల్లి అక్టోబర్10) మండలంలో జరు గుతున్న అభివృద్ధి పనులను ఖమ్మం డీఎల్పీవో రాంబాబు గురువారం పరిశీలించారు.భరత్‌నగర్ కాలనీలో త్రాగునీటి కోసం వేస్తున్న పైప్ లైన్ పనులను డీఎల్పీవో తనిఖీ చేశారు. వెంకిట్యాతండా గ్రామాల్లో పర్యటించిన ఆయన పారిశు ధ్యపనులను పరిశీలించారు.సింగరేణిలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్(టోనీ) కాలనీ సమస్యలను డీఎల్పీవో దృష్టికి తీసుకవచ్చారు. కారేపల్లిలో త్రాగునీటి సమస్య, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, వీధి లైట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. డీఎల్పీవో వెంట ఎంపీవో రవిప్రసాద్, కార్యదర్శి నవీన్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్)–** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా వైభవంగా జరుగుతున్నాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం, జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం, శిరిడి సాయిబాబ దేవాలయం, డ్రైవర్స్ కాలనీ, గుర్రాలచెర్వు సమీపంలో స్వయంభుగా వెలసిన కనకదుర్గమ్మ ఆలయం వద్ద, రామాలయం, మద్దిరావమ్మగుడి సెంటర్‌ల వద్ద దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. వాసవి దేవాలయంలో 8వ రోజు అయిన గురువారం అమ్మవారు భక్తులకు శ్రీ దుర్గా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురష్కరించుకొని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా అమ్మవార్లు వివిద రూపాలలో దర్శనమివ్వగా భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం పలుచోట్ల బతుకమ్మ వేడుకలను జరిపారు. మహిళలు పలు రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద ఆడిపాడారు.

## బాలాజీ ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభం..

### విజయలక్ష్మి అవతారంలో అమ్మవారు..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో అర్చకులు ప్రతాపురం గిరిధరాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి యాగశాలలో హెూమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. పవిత్ర ఉత్సవాల సందర్భంగా గరుడ ప్రసాదాన్ని భక్తులకు అందజేసి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామారావు మాట్లాడుతూ దసరా ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు జరుపబడతాయని, గురువారం నుండి శనివారం వరకు కొనసాగుతాయని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో దసరా సందర్భంగా జరిగే లక్ష్మీ శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మహిళలతో కుంకుమార్చనలు జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# కనకదుర్గమ్మ దేవి నవరాత్రులలో భాగంగా అన్నదాన కార్యక్రమం



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 7వ రోజు కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 3టౌన్ సిఐ శివప్రసాద్, ఎస్సై పురుషోత్తం, రామలింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నవరాత్రులు కనకదుర్గమ్మదేవిని ఎంతో నియమ నిష్ఠలతో అమ్మవారికి తొమ్మిది రోజులు ఒక్కొక్క అలంకారణతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే వార్డు ప్రజలు కనకదుర్గమ్మ దయవల్ల సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, పవన్, సాయి, సర్వేశ్వరరావు, కన్నీ సౌరబ్, సాత్విక్, హేమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఫ్యామిలీ డే , బతుకమ్మ సంబురాలు





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లోని ప్రగతి వనం నందు ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట సంబురాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా పరిసర ప్రాంతాలలో ఉంటున్న ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఈ బతుకమ్మ ఆట పాటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎం. షాలేం రాజు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట వేడుకలకు అత్యధిక సంఖ్యలో హాజరైన సింగరేణి కార్మికులకు అధికారులకు,సింగరేణి కార్మిక సంఘ నాయకులకు మహిళలకు ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు ఈ ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. బతుకమ్మ ఆట పాట కార్యక్రమం సందర్భంగా బతుకమ్మ ఆట పాట, డాన్స్, వివిధ సంస్కృత కార్యక్రమలతో వచ్చిన వారిని అలరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో బతుకమ్మలను తీసుకొచ్చిన వారికి పోటీలను నిర్వహించి వారికి బహుమతులను ఇవ్వడం జరిగింది. అలాగే కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలోని మహిళా ఉద్యోగులకు, సింగరేణి సేవ సమితి సభ్యులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమములో జి.మధురవాణి శాలెం రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజీఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్) కె హనా సుమలత, పివికె.5ఇంక్లైన్ మైన్ ఏజెంట్ బి.రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికెఓసి శ్రీ రమేష్, ఏరియా సర్వే ఆఫీసర్ ఎస్. సదానందం, డిజిఎం (పర్సనల్), బి.శివకేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, ఏరియా క్వాలిటీ మేనేజర్ మదన్మోహన్, రెస్క్యూ మేనేజర్ బి.అనంతరామయ్య, డివై.పి.ఎం జికేఓసి ఎం. శ్రావణ్ కుమార్, జికేఓసిమ మేనేజర్ మురళి, సీనియర్ పిఓలు ఎం.మురళి, జి.సంఘమిత్ర, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి శ్రీనివాస రావు, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు,ఉద్యోగులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, కాంటాక్ట్ కార్మికులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మవారి నవరాత్రుల పూజాలో పాల్గొన్నసాబీర్ పాషా



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలో 20,16వ వార్డు మేదర బస్తి లో విక్కీ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి నవరాత్రి 7వ రోజు పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, మాజీ వర్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ విక్కీ బాయ్స్ యూత్ వారు ఇలాంటి అనేక కార్యక్రమాలు చేపట్టాలని తన వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. వార్డు ప్రజలు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవన్, రాము, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు

### వాసవి మాతకు పంచామృత అభిషేకం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని శ్రీ విగ్నేశ్వర వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో దసరా పండగను పురస్కరించుకొని మండల ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన అమ్మవారు గురువారం మహిషాసుర మర్ధని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రతిమకు దోసపాటి రాంబాబు– భాగ్యలక్ష్మి, నాగేంద్రబాబు– సౌమ్య దంపతులు పంచామృత ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## దుర్గమ్మ చల్లని చూపుతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### అమ్మవారి పూజలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సీతారాములు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని మాచినేని పేటలో దుర్గాదేవి అమ్మవారిని టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు గురువారం దర్శించుకున్నారు. దేవి నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగ సీతారాములు మాట్లాడుతూ దుర్గాదేవి అనుగ్రహం,చల్లని చూపు తొ అంతా మంచే జరుగుతుందన్నారు. ప్రజలు పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ సందర్భంగా నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు నాగా సీతారాములను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నవరాత్రుల నిర్వహణ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం11, అక్టోబర్ 2024

# ఆదిశక్తి దుర్గామాత కరుణాకటాక్షాలు మనందరికీ ఉండాలి

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ఆదిశక్తి దుర్గామాత కరుణాకటాక్షాలు మనందరికీ ఉండాలని, ఆమె ఆశీస్సులే మనకు శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం దుర్గాష్టమి సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని పలు ఉత్సవల మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బొల్లోరిగూడెం లోని శ్రీ లలిత కామేశ్వరస్వామి దేవాలయంలో చండీహోమం నిర్వహించారు. లలిత సహస్త్రనామాలతో కుంకుమార్చన నిర్వహించారు. రామాలయం వద్ద ఉత్సవ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం ఉత్సవ మండపం వద్ద నిర్వాహకులు సుమారు 3 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, నిర్వాహకులు సురేష్, బాడిశ శంకర్ రావు, వెంకట నారాయణ, అశ్విన్, శనగ రామచందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లలత కామేశ్వర స్వామి వారి ఆలయంలో ఘనంగా చండీ హోమం

### అధిక సంఖ్యలో భక్తులు హాజరు.



**పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)-** పట్టణపరిధిలోని బొల్లోరిగూడెంలో వేంచేసియున్న శ్రీ లలత కామేశ్వర స్వామి వారి ( శివాలయం) ఆలయంలో దసరా పండుగ సందర్భంగా నవరాత్రుల్లో భాగంగా గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో చండీ హోమం నిర్వహించారు. అమ్మ వారికి అత్యంత ప్రీతిపాత్రమైన హోమం చండీ హోమం.ఈ చండీ హోమం అత్యంత పవర్ ఫుల్ ఈ హోమంలో పాల్గొన్న,హోమాన్ని స్వయంగా తిలకించిన హోమ ప్రతి ఫలం దక్కుతుంది. హోమం చేయించుకున్న వారి కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్తలు శివలెంక సుజాత, శివలెంక అశ్విని కుమార్, శివలెంక శాంతారాం ఆధ్వర్యంలో నిర్వహించారు. చండీహోమంలో 10 జంటలు పాల్గొన్నారు. హోమాన్ని ఆనంద్ అయ్య ,ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి సాయి చైతన్య శర్మ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీ.సీ.యమ్.యస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, యర్రంశెట్టి ముత్తయ్య,కొండం వెంకన్న గౌడ్,సందు ప్రభాకర్,కాపర్తి వెంకటాచారి,వై వెంకటేశ్వర్ రావు,ఆలయ కమిటి సభ్యులు శనగ రామచందర్ రావు,సమ్మిడి జనార్ధన్ రెడ్డి, ఆనాబత్తుల సురేందర్, రాధాక్రుష్ణ, సంగ్లోత్ రంజిత్ కుమార్, జానకి ప్రసాద్, తాండ్ర రాంబాబు, జూపూడి ప్రభాకరరావు, గంధం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ నియమించడం పట్ల హర్షం

### కుసాన వీరభద్రం, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** బిసి ,ఓబీసీ అసోసియేషన్ చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ ను నియమించడం పట్ల కుసాన వీరభద్రం, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు సింగరేణి సిఎండి బలరాం నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి పరిధిలోని బీసీ , ఓబీసీ కార్పొరేట్ మీటింగ్ ను అధ్యక్షులు నాగేశ్వరరావు , ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఒక ఏరియా లైజనింగ్ ఆఫీసర్ ను నియమించాలని, ఆఫీసు నిర్వహించుటకు ఒక సింగరేణి క్వార్టర్ ను కేటాయించాలన్నారు. జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించాలని, ప్రతి ఏరియాలో జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాలను నిర్వహించటానికి ఆర్థిక వనరులను సమకూర్చలిసిందిగా వారు కోరారు. అనంతరం కుసాన వీరభద్రం ను పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సెంట్రల్ వర్క్ షాప్ మెయిన్ హాస్పిటల్ , ఎస్అండ్ పిసి లకు నూతన కమిటీలను వేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఏరియా మేనేజర్ ఎం. మల్లేష్ కూసన వీరభద్రం, వి.వెంకటేశ్వర్లు, పీతాంబరం, శ్రీనివాస్, ప్రకాష్, వెంకటేశ్వర్లు, సురేష్, వెంకట రమణ, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువ జాము నుండే పూల సేకరణకు చిన్నా పెద్ద తేడా లేకుండా వెళ్లి తంగేడు, గునుగు తదితర పూలను సేకరించి బతుకమ్మలను పేర్చుటలో మహిళలు పోటీపడ్డారు. మండల కేంద్రానికి చెందిన తిరుక్కోళ్లూరు వెంకటేశ్వర్లు హరిప్రియ దంపతులు పెద్దగా ఆకర్షణీయంగా పేర్చిన బతుకమ్మలను గుర్తించి ప్రథమ బహుమతిగా రూ 3016, ద్వితీయ బహుమతిగా రూ 2016, తృతీయ బహుమతిగా రూ 2016 అందజేశారు. అనంతరం మహిళలు ఉత్సాహంగా బతుకమ్మలను రాత్రి 12 గంటల వరకు ఆడి తమను పిల్లాపాపలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో చల్లగా చూడమని గౌరమ్మను ప్రార్థించారు. అనంతరం సమీపంలోని చెరువులలో వాగులలో హారతులు ఇచ్చి బతుకమ్మలను వదిలారు.

# సింగరేణియులకు లాభాల వాటా క్రింద 16.90 శాతం మాత్రమే పంపిణీనా....?

### 33% పంపిణి చేస్తున్నామని యాజమాన్యం ఎందుకు హడావుడి...

### సంస్థ అభివృద్ధి కోసం రూ.2289 కోట్లు కేటాయించి ఏం చేస్తారు

### శ్వేతపత్రం విడుదల చేయాలంటూ బిఎంఎస్ డిమాండ్

### వీడియో రూపంలో విస్తృత ప్రచారం చేస్తున్న బిఎంఎస్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) –** ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణి యాజమాన్యం 2023–24 ఆర్థిక సంవత్సరంలలో వచ్చిన లాభాల నుండి 33% సింగరేణియులకు లాభాల బోనస్ చెల్లించాల్సి ఉండగా కేవలం 16.90% మాత్రమే లాభాల బోనస్‌ను పంపిణి చేసిందని పెద్దఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు జాతీయ కార్మిక సంఘమైన బిఎంఎస్ వీడియో రూపంలో సింగరేణి వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా సంస్థకు వచ్చిన లాభాలు, సింగరేణియులకు పంపిణి చేసిన లాభాల బోనస్‌పై శ్వేతపత్రం విడుదల చేయాలంటూ గత కొంతకాలంగా డిమాండ్ చేస్తూనే ఉంది. అయితే సింగరేణికి 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.4701 కోట్లు లాభాలు వచ్చాయని యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. అయితే నికర లాభాల నుండి రూ.1550 కోట్లు నుండి 33% సింగరేణియులకు లాభాల వాటా చెల్లింపులు జరిపించాలని ప్రధాన గుర్తింపు సంఘం ఎఐటియుసి, ప్రాంతీయ గుర్తింపు సంఘం ఐఎన్‌టియుసి సంఘాలు మినహా బిఎంఎస్, సిఐటియు, హెచ్ఎంఎస్, వంటి జాతీయ సంఘాలే కాకుండా టిబిజికెఎస్ నాయకులు కూడా డిమాండ్ చేయడం జరుగుతుంది. రూ.1550 కోట్ల నుండి సింగరేణియులకు లాభాల బోనస్ చెల్లించాల్సి ఉండగా రూ796 కోట్ల మీదనే లాభాల వాటా చెల్లింపులపై కార్మికవర్గం అసంతృప్తిని వ్యక్తం చేస్తుంది. దీన్ని బట్టి చూస్తే బిఎంఎస్ ప్రచారం చేస్తున్న విధంగా 16.90% మాత్రమే లాభాల బోనస్ పంపిణి చేసినట్లు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు సైతం వ్యాఖ్యానిస్తున్నారు. కార్మికుల కష్టాన్ని బొగ్గుపాలు చేసిందని, కార్మికుల ముఖానికి బుడిద పూసిందని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. 2022–23 ఆర్థిక సంవత్సరంలో సంస్థకు రూ.2222 కోట్లు లాభాలు వచ్చినట్లు ఆనాటి ప్రభుత్వం ప్రకటించడంతో పాటు నికర లాభాలపైనే 32% మేరకు లాభాల వాటా చెల్లించిందని, ఆ విధానాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలో ఎందుకు పాటించడం లేదని టిబిజికెఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కాగా ఈ ఆర్థిక సంవత్సరం రూ.4701 కోట్లు నికర లాభాలు వచ్చాయని యాజమాన్యంతో పాటు ప్రభుత్వం కూడా ప్రకటించింది. ఆ లాభాల నుండి రూ2289 కోట్లు సంస్థ అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తున్నట్లు ప్రకటన చేసినప్పటికి సదరు ప్రకటనను కార్మికవర్గం కానీ, కార్మిక సంఘాలు కానీ అంగీకరించే స్థితిలో లేకపోవడంతో యాజమానం కార్మికులకు ఏం చెప్పాలో తెలియక డోలాయమానంలో పడిపోయింది. యాజమాన్యం తీసుకున్న నిర్ణయం వల్ల ఒక్కొక్క కార్మికుడు రూ.2లక్షల మేరకు నష్టపోయారని బిఎంఎస్ విడుదల చేసిన వీడియో పేర్కొంది. సంస్థ అభివృద్ధి కోసం కేటాయించుకున్న రూ.2289 కోట్లు ఎలాంటి అభివృద్ధి కోసమో... పనుల కోసమో కేటాయిస్తున్నట్లు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులు కోరుతున్నారు. ఏది ఏమైన సింగరేణి యాజమాన్యం లాభాల బోనస్ చెల్లింపు చేయడంలో సరైన పద్దతిని పాటించకపోవడమే కాకుండా కార్మికులను మభ్యపెట్టేందుకు ఏరియాల వారీగా కార్మికవర్గానికి విందు భోజనాలు ఏర్పాటు చేసేందుకు రూ.94.30 లక్షలు కేటాయించడాన్ని కార్మికవర్గం తప్పుపడుతుంది. ఈ వివాదానికి తెర పడేవిధంగా యాజమాన్యం ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని బిఎంఎస్ డిమాండ్ చేస్తున్న విధంగా విడుదల చేస్తుందో లేదో వేచి చూడాల్సిందే..

# లేళ్ల వెంకటరెడ్డి ని సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వేపూరి నరసింహారావు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా నియమితులై బాధ్యతలు చేపట్టిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి నరసింహారావు గురువారం శాలువాతో సత్కరించారు. వెంకటరెడ్డి నివాసం వద్ద కలిసి పూలబొకే అందించి, శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. వెంకటరెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని యువతను కబడ్డీ, ఇతర క్రీడలపై మక్కువ పెంచుకునేందుకు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేలల నరసింహారావు, దేవరకొండ రమేష్, కిరణ్, దొండపాటి శ్రీనివాసరావు(వాసు), వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, శ్రీను,మోదుగు రామకృష్ణ, హత్తిరామ్, మిరియాల కిరణ్, షేక్ సమీర్, మంద కిషోర్, వేల్పుల సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పని చేయాలి......

-రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ యార్డ్ పెండింగ్ పనులు పూర్తి

-సన్న రకం వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్

-రైతులకు పూర్తి ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి పంటల బీమా పథకం అమలు

-రైతులు లాభదాయక పంట ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

-మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రైతుల సంక్షేమమే లక్ష్యంగా నూతన మార్కెట్ కమిటీ పని చేయాలని, రైతులకు మద్దతు ధర అందేలా కృషి చేయాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. గురువారం మంత్రులు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.మంత్రుల సమక్షంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమించబడిన బి. హరినాథ బాబు, ఉపాధ్యక్షులుగా నియమితులైన వి. నరేందర్ రెడ్డి, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, నిబద్ధత కలిగిన కార్యకర్తలను గుర్తించి పదవులు అందిస్తున్నామని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు.గతంలో తనకు పాలేరు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న త్రాగు నీరు, సాగు నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించామని, తిరుమలాయపాలెం మండలంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించడంతో ఎకరానికి కోట్ల రూపాయల విలువ కలిగిందని అన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని అత్యంత సాగునీరు వసతి కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఉన్న నదుల మీద చెక్ డ్యాంలు, బ్రిడ్జి లు కట్టామని అన్నారు. ఇంటింటికి నల్లా పెట్టి త్రాగు నీరు అందించామని అన్నారు. కాల్వ క్రింద లేని మండలాలు పామాయిల్ సాగు చేయాలని, రైతులు మరింత లాభం పొందుతారని మంత్రి తెలిపారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి నలు వైపులా జాతీయ రహదారి వచ్చాయని, అన్ని గ్రామాలకు రోడ్లు వచ్చాయని అన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గ క్రింద వచ్చిన పదవులు రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో వినియోగించాలని అన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ క్రింద 18 వేల కోట్ల మాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, సన్నాలు పండించే రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. క్వింటాల్ కు వెయ్యి రూపాయలు నష్టం వచ్చినప్పటికీ తడిచిన పెసర్లను మద్దతు ధరపై కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్నలు, సోయా, పొద్దు తిరుగుడు, కందులు, ఎర్ర జొన్నలు మొదలగు పంటలకు మార్కెట్ లో ధర లేని సమయంలో వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ రైతులను నిలబెట్టాలని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఖమ్మం మార్కెట్ కు వచ్చే ఓవర్ లోడ్ ను మద్దులపల్లి మార్కెట్ గ్రహిస్తుందని అన్నారు. మద్ధులపల్లి వ్యవసాయ మార్కెట్ పెండింగ్ పనులు 3 నెలలో పూర్తి చేసి సంక్రాంతి నాటికి మార్కెట్ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని అన్నారు. 6 నెలల సమయంలో 4 గ్యారెంటీ అమలు చేశామని అన్నారు. 27 రోజులో సుమారు 18 వేల కోట్ల రుణాలు 24 లక్షల మంది రైతులకు మాఫీ చేశామని అన్నారు. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న రుణాలు షెడ్యూల్ ప్రకారం చెల్లిస్తే పెండింగ్ రుణమాఫీ నిధులు సైతం ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని వర్గాల విద్యార్థుల కోసం 25 ఎకరాలలో సమీకృత గురుకులాల నిర్మాణం చేస్తున్నామని, శుక్రవారం మొదటి విడత సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి నెలాఖరు నాటికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి , ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల సహాయం అందిస్తామని అన్నారు.చెరువుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో పెద్ద పెద్ద బంగ్లాలు కట్టుకున్న బడా బాబుల నిర్మాణాలపై హైకోర్టు అనేక సార్లు అక్షింతలు వేసినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించు కోలేదని, తమ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందని, అక్రమ నిర్మాణాలను తొలగిస్తుందని అన్నారు.పేదలకు అండగా ఉండే అంశంలో ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, త్వరలోనే ధరణిని రద్దుచేసి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రవేశపెట్టి భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ లు రాయల నాగేశ్వరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమంలో మేము సైతం అంటున్న

### – పోట్రు ప్రవీణ్,కిరణ్





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 10 :**
పట్టణంలో అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండో రోజు అన్నదాన కార్యక్రమంలో మేము సైతం అంటూ ప్రముఖులు అన్నదాత అయినటు వంటి పోట్రు కిరణ్ ప్రవీణ్ లు అన్నదాన కార్య క్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిఒచారు అందులో భాగంగా కమిటీ వారు వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్ప కాచి కాపాడాలని ఎల్లవేళలా వారికి అయ్యప్ప ఆశీర్వాదాలు నిండుగా ఉండాలని భక్త బృందం తెలిపారు ఈ కార్యక్రమంలో పోట్రు ప్రవీణ్ పోట్రు కిరణ్, అఖిలభారత ధర్మ ప్రచార సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ అయ్యప్ప కమిటీ సభ్యులు భక్త బృందం ప్రజలు పాల్గొన్నారు.

## మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం..

-మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన నల్లమల్ల ప్రతాప్

- ప్రమాణస్వీకారం గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలో నిర్వహించారు.



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలో నిర్వహించారు. మార్కెట్ నూతన కమిటీ అధ్యక్షులుగా నియమించబడిన బి. హరినాథ బాబు, ఉపాధ్యక్షులుగా నియమితులైన వి. నరేందర్ రెడ్డి. డైరెక్టర్ గా తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామానికి చెందిన చేసిన నల్లమల్ల ప్రతాప్ ప్రమాణ స్వీకారం చేయడంతో ఎర్రగడ్డ గ్రామంలో ఆయన అభిమానుల ఆనందానికి అవధులు లేవు వ్యవసాయ కుటుంబంలో పుట్టి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వరకు ఎదిగిన ఆయన తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శం ఆయనలాంటి నికార్సైన రాజకీయ నాయకుడు నేటి తరాల కు ఆదర్శం చిన్ననాటి నుండి పుట్టి పెరిగిన గ్రామాలకు ఎన్నో సేవలు చేశారు అనునిత్యం గ్రామ అభివృద్ధికి పాటుపడే నల్లమల్ల ప్రతాప్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురువారం ప్రమాణస్వీకారం చేయడంతో ఎర్రగడ్డ గ్రామ ప్రజలు ఆయన అభిమానులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఇంకా ఇలాంటి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

# పూలానే పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ..

## -కౌన్సిలర్ రుక్మందర్.బండారి




కొత్తగూడెం అర్బన్ సూర్య మేజర్ న్యూస్)

సద్దుల బతుకమ్మ వేడుకలు 35 వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ఆధ్వర్యంలో అత్యంత వైభవం గా నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతు ఎంగిలి పూలతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగిసే గొప్ప పండుగ సద్దుల బతుకమ్మ, ప్రపంచానికి తెలంగాణ సంస్కృతిని ప్రతిబించే విధంగా బతుకమ్మ పండుగ మన సంస్కృతిని తెలియజేసే గొప్ప పండగ అని అన్నారు.గౌరమ్మ చల్లని చూపులతో మీకు సకల సంపత్తులు కలగాలని కోరుకుంటూ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ప్రపంచంలో దేవుళ్లను పూలతో పూజిస్తారు కానీ పూలనే పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ బతుకమ్మ అని తెలిపారు . ఈ కార్యక్రమంలో రూప బండారి, మునిగ సుజాత,రాజ్యలక్ష్మి , సౌజన్య ,ప్రవంతి,సృజన,రజిత,సంధ్య,తార, రజనీకాంత్ బండారి, రాజు, తిరుపతి,పఠాన్ కాళీ, మోహన్, పూర్ణ, టోల్లు, మణికంఠ,జానీ మహిళలు పాల్గొన్నారు.

# 22వ డివిజన్ కార్పొరేటర్ పల్లా రోజ్ లీన ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ




ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం స్థానిక ముస్తాబ్ నగర్ సెంటర్లో 22వ డివిజన్ కార్పొరేటర్ పల్లా రోజ్ లీన ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించి ఫస్ట్ , సెకండ్, థర్డ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమలో కూరాకుల నాగభూషణం , పగడాల నాగరాజు , ఆర్ జె సి కృష్ణ , బచ్చు విజయకుమార్ , షకీన , సిద్ద సాహెబ్ , పేమ్మసాని వెంకటేశ్వర్లు , మెండే శ్రీను , చాంద్పాషా , గోపీ , నాగయ్య , తిరుమల రావు , గాలం మణి , జ్యోతి , శ్రీదేవి , మీరా , పల్లా జాన్ అబ్రహం , పటాన్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

## సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ డిమాండ్



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈరోజు ఖమ్మం 3 టౌన్ లో ప్రకాష్ నగర్ 28వ డివిజన్ సిపిఎం పార్టీ శాఖల మహాసభలు యమ్మని వెంకటేశ్వరరావు అధ్యక్షతన శాఖా మహాసభలు జరిగాయి. మహాసభ కంటే ముందు జెండా ఆవిష్కరణ యమ్మని వెంకటేశ్వరరావు జెండా ఎగరవేశారు. అనంతరం శాఖ మహాసభలు ప్రారంభమైనాయి. ప్రారంభ ఉపన్యాసం సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు ఈ రాష్ట్ర ప్రజలకి చాలా వాగ్దానాలు చేశారు ముఖ్యంగా ఆరు గ్యారెంటీల పేరుతో చాలా వాగ్దానాలు చేశారు. దానిలో ముఖ్యమైన వాగ్దానాలు. వృద్ధులకు వితంతువులకు పెన్షన్లను 2000 నుండి 4000 వరకు పెంచుతామని వాగ్దానం చేశారు. అలాగే మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాల నుండి ఆపైన మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పారు. చదువుకునే పిల్లలకు స్కూటీ కూడా ఇస్తామని చెప్పారు. ఇలాంటి వాగ్దానాలు ఎన్నో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసింది. ప్రభుత్వం ఏర్పాటు అయ్యి పది నెలలు పూర్తయింది. అని వాటి అమలు కోసం కృషి చేయడం లేదు. కాబట్టి వెంటనే వాగ్దానాలు అమలు చేయాలని చేయనీ పక్షంలో ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా మహాసభ గురించి మాట్లాడుతూ కార్యకర్తలు డివిజన్లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించాలని ఆ సమస్యల పరిష్కారం కోసం అధికారులను కలవాలని ఆయన కోరారు. అనంతరం మహాసభ లో ఏకగ్రీవంగా నూతన శాఖ కార్యదర్శిలను ఎన్నుకోవడం ఒకటవశాఖ కార్యదర్శిగా పేరబోయిన విష్ణుమూర్తి, రెండవ శాఖ కార్యదర్శిగా నాయిని నరసింహారావు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్నవారు సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమామ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు రంగు హనుమంతచారి, సారంగి పాపారావు, మద్ది శ్రీను, శాఖ సభ్యులు, కోటా ముత్తయ్య, మొగిలి శెట్టి అప్పారావు, అంకతి జయమ్మ, స్వరూప, చింతల సతీష్, తీగల ఉపేందర్, పోశాలు, గౌరవైన ఉప్పలయ్య, నాయిని రమాదేవి, దండ్యాల వెంకటేశ్వర్లు, రజిత, రామలక్ష్మమ్మ, జయమ్మ,త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

# విజయనగర్ కాలనీ లో సద్దుల బతుకమ్మ వేడుకలు



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం నగరం 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో చివరిదైన తొమ్మిదో రోజును సద్దుల బతుకమ్మల వేడుకలను ఘనంగా నిర్వహించారు . మహిళందరూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చుకుని వచ్చారు . గౌరమ్మకు నువ్వులు , పెసర్లు , వేరుశెనగలు , బియ్యంతో చేసిన సత్తుపిండి , పెరుగన్నం , పులిహోరని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు . మహిళలు , చిన్నారులు భక్తిశ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో కోలాట నృత్యాలతో బతుకమ్మ ఆటలు ఆడారు . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో మహిళలు , చిన్నారులు మరియు కాలనీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ..



రఘునాథపాలెం- సూర్య మేజర్ న్యూస్)

రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామం భూక్యా రాము కుమారుడు అజయ్ రాథోడ్ లక్ష్మి సౌందర్య దంపతులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా BRS సీనియర్ నాయకులుRJC కృష్ణ,మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మాజీ ఎంపిపి గుత్త రవి,మాజీ ఆత్మ చైర్మన్ లక్షణ్ నాయక్,మాజీ సర్పంచులు హరిప్రసాద్,మెంటెం రామారావు,మాజీ ఎంపిటిసి రాణి శంకర్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు తాత వెంకటేశ్వర్లు, విజయ్,లాలు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యావసరాలు

## -పంపిణీ చేసిన HYSEA



ఖమ్మం (సూర్య బ్యూరో):

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో HYSEA వరద బాధితుల కోసం నిత్యవసరాల కిట్లను తయారు చేయించి బాధితులకు పంపిణీ చేయించింది. ఖమ్మం నగరం గాంధీ చౌక్ లోనే ఉమెన్స్ కాలేజీలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు, 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ కార్యక్రమంలో పాల్గొని నిత్యవసర కిట్లను పంపిణీ చేశారు. ఉమెన్స్ కాలేజీకి వరద బాధితులను రప్పించి నిత్యవసర కిట్లను అందజేశారు. వరద బాధితులు అందరినీ ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందని ఇప్పటికే ఆయా బాధితుల బ్యాంక్ అకౌంట్లో ఆర్థిక సహాయం జమ చేయడం జరిగిందని తిలక్ తెలిపారు. ప్రభుత్వం తరఫునే కాకుండా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వచ్ఛంద సంస్థల ద్వారా బాధితులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారని తిలక్ తెలిపారు. ఎవరు అధైర్య పడద్దని అందరికీ మంత్రి తుమ్మల అండగా ఉంటారని ఆయన తెలిపారు. COGNIZANT ఫౌండేషన్ ఇండియా మద్దతు తోహైదరాబాద్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఎంటర్ప్రైజెస్ అసోసియేషన్,nirmaan.org సహకారంతో లక్షలాది రూపాయల విలువైన నిత్యవసర కిట్లను వరద బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగిందని, సహకారం అందజేసిన సాఫ్ట్వేర్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులతో పాటు సాఫ్ట్వేర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్కూల్ అసిస్టెంట్ గా నియామక పత్రం అందుకున్న ఆర్ కవిత



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు పాలవెల్లి శ్రీహరి సతీమణి రాజవరపు కవిత డీఎస్సీ ఉపాధ్యాయ ఫలితాల్లో జిల్లా 14 వ ర్యాంకు సాధించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా జరిగిన కార్యక్రమంలో డీఎస్సీ ఉపాధ్యాయ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఆమె స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.కవిత సత్తుపల్లి నవభారత్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ చదివి 80 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి, కొత్తగూడెం వివేకవర్ధని పీజీ కాలేజీలో ఎమ్మెస్సీ బోటనీ డిస్టెన్స్ లో మెరుగైన ఫలితాలతో ఉత్తీర్ణత సాధించారు. సెయింట్ థామస్ కాలేజీలో బిఈడి పూర్తి చేసి 80 శాతం ఉత్తీర్ణత సాధించారు.డీఎస్సీ పరీక్షల్లో మెరుగైన ఫలితం సాధించే క్రమంలో తన భర్త శ్రీహరి సహకారం,ప్రోత్సాహం మరువలేనిదని కవిత అన్నారు.

